31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

బుధవారం, జులై 29, 2026 | పేజీలు : 8

## పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలి

### కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 28 :** గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని, సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఘన వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను, సర్పంచ్‌లను ఆదేశించారు. మంగళవారం కోరుట్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగు, గ్రామీణ పారిశుద్ధ్యం, ఘన వ్యర్థా ల నిర్వహణ, వీబీజీఆర్ఏఎం నిధుల వినియోగంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. ఈ సంద ర్భం గా ఆయన మాట్లాడుతూ ఇటీవల సిద్దిపేట, ఖమ్మం జిల్లాల్లో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ -మిగతా 2లో

### జగిత్యాలలోనే 45 వేలకు పైగా ఓట్లు

### కోరుట్ల, ధర్మపురిల్లో 1 లక్షపైనే

## సర్‌లో 1.50 లక్షల

# ఓటర్లు అవుట్?




జగిత్యాల ప్రతినిధి, జూలై 28 : స్పెషల్ ఇనెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు అందిన డేటా ప్రకారం జగిత్యాల జిల్లాలో సుమారు 1లక్ష 50 వేల మంది ఓటర్ల పేర్లు జాబితా నుండి తొలగించనున్నట్లు తెలుస్తుంది. జగిత్యాల జిల్లాలో మొత్తం 7లక్షల 21 వేల 32 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటి వరకు సుమారు 6లక్షల 30వేల 301 మంది ఓటర్లకు సంబంధించిన వివరాల డిజిటలైజేషన్ పూర్తయింది. కాగా జగిత్యాల నియోజకవర్గంలోనే 2లక్షల 39 వేల 173 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటి వరకు 2లక్షల 352 మంది ఓటర్ల వివరాలు డిజిటలైజేషన్ అయినట్లు సమాచారం. ఇందులో 18వేల మంది వివరాలు సక్రమంగా లేనట్లు వారికి నోటీసులు జారీ కానున్నట్లు తెలిసింది. వీరంతా ఎన్నికల కమిషన్ పేర్కొన్న విధంగా 12 డాక్యుమెంట్ల నుండి ఆధారాలు సమర్పించాల్సి ఉంటుంది. సుమారు 20 వేలకు పైగా చనిపోయిన, బదిలీ అయిన, -మిగతా 2లో






## హుజూరాబాద్ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 28 :** హుజురాబాద్ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ను కలిసి విజ్ఞాపన పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, దళితులు ఆర్థికంగా స్వావలంబన సాధించి సమాజంలో గౌరవంగా జీవించాలనే మహోన్నత లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన గొప్ప సంక్షేమ పథకం దళిత బంధు అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వేలాది దళిత కుటుంబాలు ఈ పథకం ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకుని స్వయం ఉపాధి అవకాశాలు పొందాయని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత బంధు రెండో విడతను పూర్తిగా నిలిపివేసి, అర్హులైన వేలాది మంది -మిగతా 2లో

## సార్ లేకుంటే... స్లాట్ రాదు...

### తహసీల్ లో రిజిస్ట్రేషన్ల తీరు.. డాక్యుమెంట్ల వారీగా ఫిక్స్ వసూళ్లు



**జగిత్యాల ప్రతినిధి, జూలై 28 :** జగిత్యాల జిల్లాలోని పలు తహసీల్దార్ల కార్యాలయాల్లో ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన రిజిస్ట్రేషన్ల తీరులో తహసీల్దార్లు తాము సెలవులో వెళ్లిన, లేదా ఇతరత్రా పనుల్లో నిమగ్నమైన రిజిస్ట్రేషన్ల బాధ్యతలను ఇతరులకు అప్పగించకుండా ముందే ఆ రోజు రిజిస్ట్రేషన్లు లేకుండా హుకుం జారీ చేస్తున్నట్లు తెల్సింది. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనార్థం, దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా రైతులకు రిజిస్ట్రేషన్లు జరుగలానే ఉద్దేశ్యంతో మీ సేవా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగాలనే ఉద్దేశ్యంతో తహసీల్దార్లకు రిజిస్ట్రేషన్ బాధ్యత అప్పజెప్పిన గతంలో రిజిస్ట్రేషన్ శాఖలో అధికారులు, దళారులు దోపిడి చేసే దానికన్నా అధికంగా పలు మండలాల్లో మీసేవా కేంద్రాల నిర్వహకుల ద్వారా, తహసీల్దార్ కార్యాలయాల్లోని ఆపరేటర్ల ద్వారా మరి ముక్కుపిండి తహసీల్దార్లు రిజిస్ట్రేషన్లో వివిధ డాక్యుమెంట్ల వారిగా ధర నిర్ణయించ వసూలు చేస్తున్నారనే విమర్శలున్నాయి. పలువురు తహసీల్దార్లు అయితే తాము లేని సమయంలో రిజిస్ట్రేషన్లు జరిగితే తమకు వచ్చే ఆదాయం కోల్పోతామని ఓ రోజు ముందే మీసేవా నిర్వహకులకు, కార్యాలయాల్లోని ఆపరేటర్లకు ఫలానా రోజు రిజిస్ట్రేషన్లకు సంబంధించిన స్లాట్లు బుక్ చేయవద్దని మరీ హుకుం జారీ చేస్తున్నారు. కొందరు తహసీల్దార్లు అయితే గిఫ్ట్ రిజిస్ట్రేషన్లకు కోర్రీలు పెట్టి గుంటకు ఇంత ధర ఫిక్స్ చేసి మరి వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. జిలలా కేంద్రంలోని ఓ తహసీల్దార్ ఇటీవలే మీ సేవా కేంద్రాల నిర్వహకులను పిలిపించి తాను రెండు రోజులు సెలవులో వెళు న్నట్లు, ఈ రెండు రోజుల్లో ఏలాంటి రిజిస్ట్రేషన్ల స్లాట్లు బుక్ చేయవద్దని సమావేశం నిర్వహించి తెలిపినట్లు సమాచారం. అయితే -మిగతా 2లో

### కాలానికి అనుగుణంగా

## తీరొక్క కూరగాయల సాగు

- ఎల్ నినో ప్రభావానికి అధిగమించేందుకు మారుపాక రైతు వినూత్న విధానంలో ముందుకు
- పరిశీలించి అభినందించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వేములవాడ అర్బన్ మండలం మారుపాకలో 30 గుంటల్లో ఆరు రకాల కూరగాయలు సాగు చేస్తున్న రైతు చెరుకు తిరుపతి



చురకలు ప్రతినిధి సిరిసిల్ల జూలై 28 : కాలానికి అనుగుణంగా తీరొక్క కూరగాయలు సాగు చేస్తున్నారు వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన చెరుకు తిరుపతి. ఎల్ నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం కురిసే అవకాశం ఉండడం, భూ గర్భ జలాలు రానురాను తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు భిన్నంగా నమోదు అవుతున్నాయి. సంప్రదాయ వరి ఇతర పంటలకు సాగు నీరు ఎక్కువ అవసరం అవుతుంది. ఎల్ నినో ప్రభావం, తక్కువ వర్షపాతంతో ఇబ్బందులు అధిగమించేందుకు -మిగతా 2లో

## 'సర్' లో 1.50 లక్షల ఓటర్లు అవుట్...?

**మొదటి పేజీ తరువాయి....** రెండు చోట్ల ఓట్లు ఉన్న వారు ఉండగా, మిగిలిన 18వేల 374 మంది ఓటర్ల సమాచారం లేదని తెలిసింది. కోరుట్ల నియోజకవర్గంలో 2,49,854 మంది ఓటర్లు, ధర్మపురి నియోజకవర్గంలో 2,32,005 మంది ఓటర్లు ఉండగా, రెండు నియోజకవర్గాల్లో కలిపి 90వేలకు పైగా ఓట్లు ఎస్ఐఆర్ ప్రక్రియలో తొలగనున్నట్లు సమాచారం. సర్ నమోదులో ఇంటి పేర్లు, తండ్రి, తల్లి పేర్లు 2002 ఓటరు జాబితాలో ఒక విధంగా, 2025-26 ఓటరు జాబితాలో చిన్నపాటి అక్షర దోషాలు ఉండడంతో డిజిటలైజేషన్లో చాలా చోట్ల ఓటర్లు ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకే కుటుంబానికి చెందిన 2002లో ఓటు హక్కు లేని ఓటర్లు తమ తండ్రి లేదా తల్లి పేరిట మ్యాపింగ్ చేయించుకోగా, ప్రస్తుతం జరుగుతున్న డిజిటలైజేషన్లో కేవలం కుటుంబంలోని ఆరుగురు ఓటర్ల మాత్రమే తండ్రి లేదా తల్లి పేరిట మ్యాపింగ్ జరుగుతుండటంతో, ఎక్కడైనా కుటుంబంలో ఆరుగురు ఓటర్ల కంటే ఎక్కువ మంది ఉంటే వారు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కొన్ని చోట్ల 2002లో ఓటరు గుర్తింపు కార్డు కల్గి ఉండి కూడా వారి పేర్లు 2002 ఓటరు జాబితాలో లేకపోవడంతో వారు, వారి సంతానం మ్యాపింగ్, సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. సర్ గడువు ఆగస్టు 3న ముగియనుండడంతో డిజిటలైజేషన్ ప్రక్రియ ఇంకా పూర్తికాకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## హుజూరాబాద్ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి

**మొదటి పేజీ తరువాయి....**లబ్ధిదారులను తీవ్ర నిరాశకు గురి చేసిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. వెంటనే దళిత బంధు రెండో విడతను విడుదల చేసి అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి ఈ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతుల ప్రయోజనాల దృష్ట్యా కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీటిని కన్నెపల్లి పంపుల ద్వారా అన్నారం, సుందిళ్ల ఎల్లంపల్లి, నందిమేడారం, మిడ్ మానేరు ద్వారా తక్షణమే సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. రైతులకు సాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు కాల్వల ప్రాజెక్టు మరమ్మతులు చేసి రైతులకు నీళ్లు అందించాలి అని కోరారు.ఇసుక క్వారీల రాకపోకల కారణంగా హుజూరాబాద్ నియోజకవర్గం లోని ఐదు మండలాలు హుజూరాబాద్ జమ్మికుంట వీణవంక ఇల్లంతకుంట కమలాపూర్ మండలాల్లో ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారాయని, దీంతో ప్రజలు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే ఆయా మండలాల రహదారులను మరమ్మతు చేసి ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇతర అభివృద్ధి, ప్రజా సమస్యలను కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల తరఫున ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తూ వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.

## కోర్టుకు వెళ్ళకుండానే కేసు డిస్పోజ్

-డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ట్రాఫిక్ పోలీసుల నిర్వాకం

-ముగ్గురు పోలీసుల సస్పెన్షన్

**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, జూలై 28 :** కంచె చేను మేసిన చందంగా తయారైంది. కరీంనగర్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లో విధులు నిర్వర్తించిన కొంత మంది పోలీసుల తీరుతో పోలీస్ వ్యవస్థకు తలవంపు తీసుకు వచ్చారు లంచగొండి పోలీసులు. వివరాల్లోకి వెళితే ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లో జరిగిన అంతర్గత విచారణలో భాగంగా, మే 19న పద్మనగర్‌కు చెందిన బేతి రాజేందర్ (50) అనే వ్యక్తి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో ఆర్ఎస్సై శ్రీకాంత్‌కు పట్టుబడ్డాడు. అయితే నిందితుడు కోర్టుకు హాజరుకాకుండానే కేసు డిస్పోజ్ అయినట్లు తేలింది.ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించి అట్టి నివేదికను డి ఐ జి కి సమర్పించామని సీపీ తెలిపారు. ఈ నివేదిక ఆధారంగా , నిందితుడి నుండి పదిహేను వేల రూపాయలు లంచంగా తీసుకుని, ఆర్ఎస్సై శనిగల శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ కె. సాయి కృష్ణ మరియు డీడీ డిస్పోసల్ స్టేషన్ కానిస్టేబుల్ ఎన్. కిరణ్‌లు కలిసి డూప్లికేట్ ఎస్టీసీ నంబర్ ను పోలీస్ సైట్‌లో నమోదు చేసి కేసును అక్రమంగా డిస్పోజ్ చేసినట్లు ఆధారాలు లభించడంతో ,సీపీ పంపించిన నివేదిక ఆధారంగా వారి ముగ్గురిపై శాఖాపరమైన చర్యల్లో భాగంగా ఇప్పటికే డిఐజి సస్పెన్షన్ వేటు వేశారని సీపీ స్పష్టం చేశారు.ఈ కేసు అనంతరం కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తో పాటు ఇతర పోలీసు స్టేషన్లలో నమోదు అయిన డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో సమగ్ర విచారణ కొనసాగుతోందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, తెలిపారు. 2025 జనవరి నుండి 2026 జూన్ 30 వరకు నమోదైన కేసులపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలి

**మొదటి పేజీ తరువాయి...** ఫ్యాక్టరీలు ప్రారంభమ య్యాయని, భవిష్యత్తులో జగిత్యాల జిల్లా లో కూడా ప్రత్యేక ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుందని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.గ్రామాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను సుప్రీంకోర్టు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం తాజా మార్గదర్శకాల ప్రకారం చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లను పూర్తిస్థాయిలో వినియోగించి, చెత్తను పొడి వ్యర్థాలు, తడి వ్యర్థాలు, ఈ-వ్యర్థాలు, వైద్య వ్యర్థాలు అనే నాలుగు రకాలుగా తప్పనిసరిగా వర్గీకరించాలని ఆదేశించారు.ప్రతి కుటుంబానికి చెత్త వర్గీకరణపై అవగాహన కల్పిస్తూ, రాబోయే నెల రోజుల పాటు గ్రామసభల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. అనంతరం వర్గీకరించని చెత్తను సేకరించబోమనే విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. నాలుగు రకాల వ్యర్థాల సేకరణకు అవసరమైన డంపింగ్ ప్రదేశాలను జిల్లా యంత్రాంగం గుర్తిస్తోందని, అవసరమైన సామగ్రిని గ్రామపంచాయతీలకు ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు.స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రజాప్రతినిధులు ఘన వ్యర్థాల నిర్వహణలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చిన కలెక్టర్, మండల అభివృద్ధి అధికారులు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.వీబీజీఆర్ఏఎం నిధులను కేవలం రహదారులు, డ్రైన్ల నిర్మాణానికే కాకుండా పాఠశాల ప్రహరీ గోడలు, గ్రామపంచాయతీ భవనాలు, సైన్స్ ల్యాబ్‌లు, ఇతర శాశ్వత మౌలిక వసతుల నిర్మాణానికి వినియోగించాలని సూచించారు. సర్పంచ్‌ల పదవీకాలం చివరి దశ వరకు వేచి చూడకుండా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా గ్రామాభివృద్ధి పనులు చేపట్టి శాశ్వత ఆస్తుల సృష్టికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### కాలానికి అనుగుణంగా

# తీరొక్క కూరగాయల సాగు

**మొదటి పేజీ తరువాయి...**తనకు ఉన్న ఐదు ఎకరాలను బీడుగా వదిలివేయవద్దని, తక్కువ నీటితో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆదాయం పొందాలనే ఉద్దేశంతో వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన చెరుకు తిరుపతి అనే రైతు తనకు ఉన్న ఐదు ఎకరాల భూమిలో వరికి బదులుగా ఇతర పంటలు సాగు చేస్తానని నిర్ణయించుకున్నారు. దాదాపు 30 గుంటల విస్తీర్ణంలో ప్రస్తుతం బీరకాయ, కాకర కాయ, బెండకాయ, గోరు చిక్కుడు, సొర కాయ, మెంతి కూర సాగు చేస్తున్నారు. ఇప్పుడు బీరకాయ పంట చేతికి వచ్చింది. మిగతా భూమిలో వివిధ పంటలు సాగు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు.



**వరికి బదులుగా కూరగాయలు**

వేములవాడ అర్బన్ మండలం మారుపాకలో రైతునేస్తం కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆ రైతు వివిధ రకాల కూరగాయలు సాగు చేస్తున్న విషయం తెలిసి నేరుగా ఆతడి వ్యవసాయ భూమికి వెళ్లారు.ఏ ఏ పంటలు వేస్తున్నారు? ఎంత విస్తీర్ణంలో వేశారు? సాగులో మెలకువలు .. సాగు విధానం తదితర అంశాలపై తిరుపతిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చెరుకు తిరుపతి కూరగాయలు సాగు చేయడాన్ని చూసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, భూగర్భ జలాలు తగ్గుతున్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో రైతు సంప్రదాయ పంటలు సాగు చేయకుండా కూరగాయలు సాగు చేస్తున్నారని వివరించారు. వరికి బదులుగా కూరగాయలు సాగు చేసి ఆదాయం పొందే మార్గాన్ని రైతు అవలంబిస్తున్నారని తెలిపారు. వివిధ రకాల కూరగాయలు సాగు చేయడంతో తనకు మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని, వాతావరణ ఇబ్బందులు, నీటి సమస్య దూరం చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. అలాగే సేంద్రియ ఎరువులు ఉపయోగించి పంటలు సాగు చేస్తే రైతులకు మరింత ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు.మిగతా రైతులు కూడా తమకు ఉన్న భూమిలో ఆరుతడి పంటలు, కూరగాయలు సాగు చేసి ఆదాయం పొందాలని, ప్రస్తుత వాతావరణ ఇబ్బందుల నుంచి బయట పడాలని పిలుపు నిచ్చారు. ఉద్యానవన శాఖ, ఇతర శాఖల నుంచి వచ్చే ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ ఏడాది రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు సాగాలని పిలుపు నిచ్చారు.పరిశీలనలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఆత్మ కమిటీ వేములవాడ డివిజన్ అధ్యక్షుడు ముస్కు ముకుందరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ తదితరులు ఉన్నారు.

# సార్ లేకుంటే... స్లాట్ రాదు...

**మొదటి పేజీ తరువాయి....**ఒక ప్రజాప్రతినిధి సదరు తహసీల్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ స్లాట్ కోసం రాగా ఆపరేటర్ తహసీల్దార్ లేరు అని తిప్పి పంపడం జరిగింది. కొందరు తహసీల్దార్లు రిజిస్ట్రేషన్లలో వచ్చే ఆదాయం కోసం సెలవుపై వెళ్తే ఇతరులకు బాధ్యతలు అప్పగించాల్సి ఉంటుందని, అధికారికంగా, జిల్లా యంత్రాంగంకు చెప్పకుండానే సెలవు పెట్టకుండానే దుమ్మకొట్టి వచ్చిన మరుసటి రోజు రిజిస్ట్రేషన్లు చేయడం గమనర్హం. కొందరు తహసీల్దార్లు రెండేళ్ళ ఒక్కసారి కూడా సెలవు పెట్టకుండా ఉన్నారంటే రిజిస్ట్రేషన్లపై, వాటి ద్వారా వచ్చే ఆదాయంపై వారికున్నా ఉత్సాహం ఏమిటో స్పష్టమవుతుంది.

**సక్రమంగా ఉన్నా... కొర్రీలే....**

జిల్లాలోని కొందరు తహసీల్దార్లు రిజిస్ట్రేషన్ల కోసం స్లాట్ బుక్ చేసుకున్న వారికి ఇతరులు, ప్రత్యర్థులతో చేతులు కలిపి ఏలాంటి కోర్టు కేసులు, కోర్టు ఉత్తర్వులు లేకున్నా రిజిస్ట్రేషన్లు చేయకుండా కొర్రీలు పెడుతున్నారు. కోరుట్ల తహసీల్దార్ కార్యాలయం పరిధిలోని కోరుట్లకు చెందిన విశ్వనాల దయానంద్ సర్వే నం: 10అ/3లో విస్తీర్ణం 0.39 గుంటల భూమి రిజిస్ట్రేషన్ కోసం ఈ నెల 7న స్లాట్ బుక్ చేసుకోగా, తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చె యడానికి నిరాకరించినట్లు, సదరు భూ యాజమాని దయానంద్ ఆరోపించారు. తన భూమి విషయంలో ఆర్డీవో, జిల్లా కలెక్టర్ వద్ద ఇతరులు వేసిన కేసులు తన ఫేవర్లో డిస్మిస్ అయ్యాయని, అయినా తహసీల్దార్ ఏలాంటి కోర్టు నుండి రిజిస్ట్రేషన్ నిలుపుదల కోసం ఉత్తర్వులు లేకుండా తన ప్రత్యర్థి వర్గంతో చేతులు కలిపి తన భూమి ఇతరులకు అమ్ముకుండా, రిజిస్ట్రేషన్లు చేయడం లేదని ఆరోపించారు. అదే విధంగా కోరుట్లతో పాటు పలు మండలాల్లో తహసీల్దార్లు రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా పోజిషన్ పంచనామా పేరుతో పెద్ద ఎత్తున వసూళ్లు చేస్తున్నారని విమర్శలున్నాయి.

## గంజాయి విక్రయిస్తున్న యువకులు అరెస్టు

-120 గ్రాముల గంజాయి సీజ్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 28 :** ఇతర రాష్ట్రాల నుండి గంజాయి తెచ్చి జగిత్యాలలో విక్రయిస్తున్న నలుగురు యువకులను మంగళవారం జగిత్యాల టౌన్ పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి 120 గ్రాముల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ పి.కరుణాకర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి పర్యవేక్షణలో మాదకద్రవ్యాల నిర్మూలనకు నిఘా ఉంచామని తెలిపారు. విశ్వసనీయ సమాచారంతో టౌన్ ఎస్ఐ ఎం. సుప్రియ మంగళవారం మోతె రోడ్డు స్మశానవాటిక ఎదురుగా తనిఖీలు చేపట్టారని, ఈ తనిఖీల్లో లింగంపేటకు చెందిన జవ్వాజి తేజ, హౌసింగ్ బోర్డుకు చెందిన గజ్జల అజయ్, లక్ష్మీపూర్కు చెందిన ఆలకుంట్ల గణేష్, తులసినగర్కు చెందిన ఎల్ల మనోజ్లను అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. వారి వద్ద నుండి 120 గ్రాముల గంజాయిని సీజ్ చేసి కేసు నమోదు చేశామని, గంజాయి విక్రయాలపై సమాచారం ఉంటే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఆర్టిసి బస్సు డ్రైవర్ పై కేసు నమోదు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 28 :** జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం నిర్లక్ష్యంగా ఆర్టిసి నడిపి స్కూల్ బస్సును ఢీకొట్టి ప్రమాదానికి కారకుడైనా ఆర్టీసీ బస్సు డ్రైవర్ నరేష్ పై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ తెలిపారు. ఫిర్యాదుదారుడు చక్రాల సుదర్శన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, పాత బస్టాండ్ నుండి న్యూ బస్టాండ్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు (టిఎస్ 21 టి 2888) నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా నడిపి స్కూల్ బస్సును ఢీకొట్టగా స్కూల్ బస్సులో ఉన్న విద్యార్థులకు స్వల్ప గాయాలు అయినట్లు తెలిపారు. వాహనదారులు, ముఖ్యంగా ప్రయాణికులు, విద్యార్థులను తరలించే వాహనాల సమీపంలో అత్యంత అప్రమత్తంగా, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ హెచ్చరించారు.

## మోరపల్లి జడ్పి హెచ్ఎస్ బాలసభ




**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 28 :** జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి గ్రామంలో గల జడ్పిహెచ్ఎస్లో మంగళవారం గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా బాలసభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్, ప్రధానోపాధ్యాయులు బన్నా లు చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి హుమేరా, ఉప సర్పంచ్ అగునూరి గంగారాజం, వార్డు సభ్యులు, అంగన్వాడీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠరథం అందజేత



**చురకలు విలేకరి, బీర్పూర్, జూలై 28 :** బీర్ పూర్ మండలంలోని నర్సింహులపల్లె గ్రామానికి చెందిన గొర్ల జనార్ధన్, గొర్ల శ్రీకాంత్ యాదవ్ తమ తల్లి గొర్ల ఈశ్వరమ్మ, గొర్ల సుజాతల జ్ఞాపకార్థం రూ.2లక్షల విలువ గల వైకుంఠ రథాన్ని మంగళవారం గ్రామ పంచాయితీకి అందించారు. గ్రామానికి వైకుంఠ రథం అందించిన గొర్ల జనార్ధన్, గొర్ల శ్రీకాంత్ యాదవ్లను గ్రామ సర్పంచ్ ఎడ్ల సృజన సుశీన్, ఉప సర్పంచ్ గంగాధరి మల్లేశం, వార్డు సభ్యులు అభినందించారు.

# రక్తదానం ప్రాణదానం - ఆర్టిస్ట్ అశోక్ ఆదర్శం

**-గర్భిణీకి అండగా నిలిచిన వేములకుర్తి యువకుడు**

**-9వసారి స్వచ్ఛంద రక్తదానం చేసిన తపాల బంట్రోత్ కోటగిరి అశోక్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (28) :** ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ మానవసేవయే మాధవసేవ అనే భావనతో సమాజసేవ లో ముందుంటున్న వేములకుర్తి గ్రామానికి చెందిన తపాల శాఖ బంట్రోత్, చిత్రకారుడు కోటగిరి అశోక్ మరోసారి తన సేవా తత్వాన్ని చాటుకున్నారు. అత్యవసర శస్త్రచికిత్స కోసం రక్తం అవసరమైన గర్భిణీకి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు.జగిత్యాల జిల్లాఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామానికి చెందిన ఓ గర్భిణీ యువతికి అత్యవసర శస్త్రచికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరమైంది.ఈ విషయం తెలుసు కున్న కోటగిరి అశోక్ వెంటనే స్పందించి మంగళవారం మెట్పల్లి పట్టణంలోని రాజ్ఞ రక్తకేంద్రానికి చేరుకుని రక్తదానం చేశారు.సకాలంలో రక్తం అందడంతో వైద్యులు చికిత్సను విజయవంతంగా నిర్వహించగా,రక్తం స్వీకరించినవారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అశోక్కు కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగ రీత్యా తపాల శాఖలో బంట్రోత్గా విధులు నిర్వహిస్తున్న అశోక్, ప్రవృత్తి రీత్యా చిత్రకారుడిగా కూడా మంచి గుర్తింపు పొందారు. సమాజసేవ పట్ల ప్రత్యేక ఆసక్తితో వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ అవసరమైన వారికి తన వంతు సహాయం అందిస్తున్నారు. ఈ రక్తదానంతో ఆయన తన 9వ స్వచ్ఛంద రక్తదానాన్ని పూర్తి చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా గ్రామస్థులు, యువజన సంఘాల నాయకులు, స్నేహితులు కోటగిరి అశోక్ను అభినందించారు. రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అశోక్ పిలుపు నిచ్చారు.యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు.

# విద్యుత్ బిల్లులను ప్రతి నెలా నిర్ణీత గడువులోగా చెల్లించాలి

**-స్పెషల్ డ్రైవ్లో డీఈ మధుసూదన్ సూచన**

**-యామపూర్, వేములకుర్తి, బర్ధిపూర్ గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, జూలై (28) :** విద్యుత్ వినియోగ దారులు తమ బకాయిలను సకాలంలో చెల్లించి విద్యుత్శాఖకు సహకరించాలని జగిత్యాల జిల్లా మెట్పల్లి డివిజన్ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ అన్నారు.విద్యుత్ బిల్లుల వసూళ్లను వేగవంతం చేయడంతో పాటు,అక్రమ విద్యుత్ వినియోగాన్ని అరికట్టేందుకు విద్యుత్శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక తనిఖీ (స్పెషల్ డ్రైవ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని యామపూర్, వేములకుర్తి, బర్ధిపూర్ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంను డీఈ మధుసూదన్ స్వయంగా పాల్గొని విద్యుత్ సరఫరా వ్యవస్థ, ట్రాన్స్ఫార్మర్లు, ఫీడర్ల పనితీరు,బకాయిల పరిస్థితిని పరిశీలించారు.గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిచి విద్యుత్ వినియోగ దారులతో మాట్లాడి శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ బిల్లులను ప్రతి నెలా నిర్ణీత గడువులోగా చెల్లించాలని సూచించారు.బకాయిలు పెరగడం వల్ల శాఖపై ఆర్థిక భారం పడటమే కాకుండా అభివృద్ధి పనులపై కూడా ప్రభావం పడుతుందన్నారు. విద్యుత్ సంస్థలు ప్రజలకు నిరంతరా యంగా సేవలు అందించేందుకు వినియోగదారుల సహకారం ఎంతో అవసరమన్నారు.అక్రమ విద్యుత్ కనెక్షన్లు, మీటర్లతో చెలగాటం, అనధికారిక విద్యుత్ వినియోగం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ చౌర్యం వల్ల సంస్థకు నష్టం కలగడమే కాకుండా ఇతర వినియోగ దారులపై కూడా అదనపు భారం పడుతుందన్నారు.విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైనప్పుడు అధికారులను వెంటనే సంప్రదించాలని, ట్రాన్స్ఫార్మర్ లోపాలు, విద్యుత్ అంతరాయాలు, స్తంభాలు వంగిపోవడం, తీగలు కిందకు వేలాడటం వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా శాఖ దృష్టికి తీసుకు రావాలని,ప్రజలకు నాణ్యమైన, అంతరాయంలేని విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు.విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించా లని డీఈ సూచించారు.విద్యుత్ స్తంభాలపై ఎక్కడం,ప్రమాదకర పరిస్థితుల్లో విద్యుత్ పరికరాలను తాకడం, తెగిపోయిన విద్యుత్ తీగల దగ్గరకు వెళ్లడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు.వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల న్నారు.బర్ధిపూర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా మెరుగుదల కోసం చేపట్టాల్సిన మరమ్మతులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన డీఈ,అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామాల్లో వినియోగ దారులకు మెరుగైన సేవలు అందిం చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీరాములు సతీష్, జేఏఓ రాజేష్, సబ్ ఇంజనీర్ రాజేష్ నాయక్,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ నర్సయ్య,లైన్ ఇన్స్పెక్టర్ నల్లాల ఫ్రాంక్లిన్,కుక్కట్ల గంగాధర్, లైన్మెన్ కోలిపాక రాజు,శ్రీధర్, ఏఎల్ఎం చింతకింది రవి,నూనె శ్రీధర్, జిందం శరణ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలల భవిష్యత్తుకు విద్య బలమైన పునాది

**-సర్పంచ్ల పోరం మండల అధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (28) :** బాలల సమగ్ర అభివృద్ధికి విద్యే బలమైన పునాదని సర్పంచ్ ల పోరం మండల అధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. మండలం లోని అమ్మకపెట్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన బాల సభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను కూడా అలవర్చు కోవాలన్నారు.గ్రామంలోని బాలబాలికల కు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు గ్రామ పంచాయతీ కృషి చేస్తుందన్నారు.పిల్లలు తమ ప్రతిభను గుర్తించి విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలని ఆకాంక్షించారు.బాలల హక్కులు, విద్య ప్రాధాన్యతపై అవగాహన పెంపొందిం చుకోవాలని సూచించారు. పాఠశాల లో మౌలిక వసతుల కల్పణ కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి,పంచాయతీ కార్యదర్శి సరిత ,వార్డుసభ్యులు గంగరెడ్డి ఉపాధ్యాయులు చంద్రశేఖర్,నర్సయ్య, గంగయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి తీరాన్ని పరిశీలించిన అదనపు ఎస్పీ



**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 28 :** ధర్మపురి మండలంలోని గోదావరి తీరప్రాంతాన్ని జిల్లా అదనపు ఎస్పీ చేతన్ నితిన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాబోవు పుష్కరాల సందర్భంగా పుష్కర ఘాట్లను పరిశీలించి రద్దీని అంచనా వేస్తూ ట్రాఫిక్, వాహనాల దారి మళ్లింపు పలు అంశాలపై ఆయన అధికారులతో చర్చించారు. ఆయన వెంట డిఎస్పీ పురుషోత్తం రెడ్డి, సిఐ రామ నర్సింహారెడ్డి, వెల్గటూర్, ధర్మపురి, ఎస్ఐలు ఉదయ్ కుమార్, రవీందర్ తదితరులున్నారు.

## పారదర్శకంగా ముగిసిన బహిరంగ వేలం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 28 :** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వినియోగానికి పనికిరాని విద్యుత్, కంప్యూటర్ ఆర్టికల్స్ బహిరంగ వేలం పారదర్శకంగా ముగిసింది. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ చేతన్ నితిన్ పర్యవేక్షణలో యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేలం నిర్వహించారు. ఈ ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం ఆదాయాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఖాతాలో జమ చేయనున్నట్లు అదనపు ఎస్పీ చేతన్ నితిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఎస్ఐలు, కొనుగోలుదారులు పాల్గొన్నారు.

# సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలి

### -జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 28 :** సూపర్ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రతి వర్షపు నీటి బొట్టును సద్వినియోగం చేసుకొని భూగర్భ జలాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ జలసిరి కార్యక్రమం అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయనున్న ఫార్మ్‌పాండ్‌కు భూమిపూజ చేసిన కలెక్టర్ అనంతరం రీచార్జ్ బోర్‌వెల్ కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ప్రారంభించారు.గ్రామంలో చేపడుతున్న కమ్యూనిటీ సోక్‌పిట్ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకించి నీటి నిల్వలను పెంచడం అత్యంత అవసరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో ఫార్మ్‌పాండ్లు, సోక్‌పిట్లు, ఉట్టకుంటలు నిర్మిస్తోందని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పొలాల్లో ఫార్మ్‌పాండ్లు నిర్మించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఫార్మ్‌పాండ్ల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేయడం వల్ల అవసరమైన సమయంలో సాగునీరు అందుబాటులో ఉండటంతో పాటు భూగర్భ జలాల మట్టం పెరిగి కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు దోహదపడుతుందని వివరించారు. అనంతరం కోరుట్ల మండలం జోగిన్‌పెల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న వీవో భవనం అంగన్‌వాడీ కేంద్రం పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనుల్లో ఎలాంటి రాజీ ఉండరాదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు, సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణతో స్వయం ఉపాధి వైపు మహిళల అడుగులు

### -మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి

**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 28 :** మహిళలు నైపుణ్యాన్ని పెంపొందించుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించాలని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం జగిత్యాలలోని పొన్నాల గార్డెన్లో ప్రియాంకరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇమిటేషన్ హ్యాండ్మేడ్ జ్యువెలరీ మార్కెటింగ్ శిక్షణ కార్యక్రమం ముగిసింది.శిక్షణార్థులకు వివిధ రకాల ఇమిటేషన్ హ్యాండ్మేడ్ జ్యువెలరీ తయారీ,డిజైనింగ్,మార్కెటింగ్ మెళకువలపై నిపుణుల ద్వారా సైద్ధాంతిక,ప్రాయోగిక శిక్షణ అందించారు.అనంతరం మాజీ చైర్పర్సన్ విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన శిక్షణార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇమిటేషన్ హ్యాండ్మేడ్ జ్యువెలరీ రంగంలో ప్రస్తుతం మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని, శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను ఉపయోగించి ఇంటి నుంచే ఉపాధి ప్రారంభించ వచ్చన్నారు. డిజిటల్ మార్కెటింగ్,



సోషల్ మీడియా వేదికల ద్వారా ఉత్పత్తులను విస్తృతంగా మార్కెట్ చేసి మెరుగైన ఆదాయం పొందవచ్చని సూచించారు. ఇలాంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వా సాన్ని పెంపొందించి స్వయం ఉపాధి అవకాశాలను విస్తరిస్తాయని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెట్టి విజయవంతమైన మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని శిక్షణార్థులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సంస్థ ఆర్గనైజర్ ప్రియాంక, ట్రైనర్ స్వాతిలను ఆమె అభినందించారు.

### గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు

# అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలి

### -జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్

**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 28 :** గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని, సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఘన వ్యర్థాల నిర్వహణను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అధికారులను, సర్పంచ్లను ఆదే శించారు. మంగళవారం కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ ప్రతి గ్రామం లో పొడి,తడి,ఈ-వ్యర్థాలు,వైద్య వ్యర్థాలు అనే నాలుగు రకాలుగా చెత్తను వర్గీకరించే విధానంపై ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాలని సూచించారు.సెగ్రిగేషన్ షెడ్లను పూర్తి



స్థాయిలో వినియోగిస్తూ గ్రామసభల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలని, వర్గీకరించిన చెత్తనే సేకరించే విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించిన కలెక్టర్, భవిష్యత్తులో జగిత్యాల జిల్లాలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుందని తెలిపారు. వీబీజీఆర్ఎం నిధులను శాశ్వత ఆస్తులైన పాఠశాల ప్రహరీ గోడలు, గ్రామపంచాయతీ భవనాలు, సైన్స్ ల్యాబ్లు తదితర మౌలిక సదుపాయాల నిర్మాణానికి వినియోగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిపివో మదన్ మోహన్, ఎంపీడీవో శంకర్,ఎంపివో, సంబంధిత శాఖల అధికారులు, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి సమీక్ష సమావేశం

### -విద్యుత్ సమస్యలపై సర్పంచుల గరం

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూలై 28:** వర్షాకాలంలో గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలు జ్వరాల బారిన పడకుండా తగు జాగ్రత్త చర్యలు పాటించడమే కాకుండా ఎల్ నినో ప్రభావంతో రైతులు అరతడి పంటలపై మొగ్గు చూపేలా అవగాహన కల్పించాలని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో సంబంధిత అధికారులు మాట్లాడారు.మంగళవారం మెట్ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఆర్డీఓ నరసింహా రావు అధ్యక్షతన ఎంపీడీఓ మహేందర్ సమక్షంలో మండల అభివృద్ధి కార్యక్రమం సమీక్షా సమావేశం నిర్వహించగా ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ మేరకు ఆయా సర్పంచులు పలు సమస్యల గురించి మాట్లాడగా కొన్ని గ్రామాల్లో




విద్యుత్ సమస్యల పై సంబంధిత అధికారులకు పలుమార్లు తెలిపినప్పటికి పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని నెలలు గడిచిన మంజూరైనా ట్రాన్స్‌ఫార్మర్లను బిగించకపోవడం కాకుండా ఇందిరమ్మ ఇండ్లకు విద్యుత్ కోసం చాలారోజుల క్రితం డిడి లు కట్టిన కరెంట్ పోల్స్ ను పెట్టకపోగా నిర్లక్ష్యపు సమాధానలతో కాలం గడుపుతున్నారని విద్యుత్ శాఖ అధికారులను పలుగురు సర్పంచులు ప్రశ్నించారు.అనంతరం ఎల్ నినో ప్రభావం వల్ల రైతులు జలసిరి కార్యక్రమం లో భాగంగా పంట కుంటలను, ఊట కుంటలను ఏర్పాటు చేసుకోవాలని దానివల్ల నిర్లక్ష్యపు నీళ్లు వృధా కాకుండా పంటలకు ఉపయోగకరంగా ఉంటుందని అరతడి పంటాల వేసుకునేలా అవగాహనా కల్పించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి గ్రామంల్లో పారిశుద్ధ్య చర్యల చెప్పటి పరిసరాలను పరిశుభ్రగా ఉంచుకునేలా గ్రామ అధికారులు అవగాహనా కల్పించి పిల్లలు, పెద్దలు జ్వరల బారిన పడకుండా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇందులో తహసీల్దార్ నీత,మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి, వ్యవసాయధికారి దీపిక,విద్యాధికారి కనకతార,ఎంపిఒ ప్రదీప్,డిఆర్‌పిఒ,వివిధ శాఖ అధికారులు సర్పంచులు పాల్గొన్నారు.

# రైతులు లేక వెలవెలబోయిన "రైతు నేస్తం"

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 28 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని రైతువేదికలో మంగళవారం జరిగిన రైతు నేస్తం 100 ఎపిసోడ్ కార్యక్రమంలో రైతులు లేక వేలవెల బోయింది.తెలంగాణలో రైతు నేస్తం అనేది వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావడానికి రైతులకు నిపుణుల సలహాలు అందించడానికి ఏర్పాటు చేసిన ఒక ప్రధానమైన కార్యక్రమం. ప్రతి మంగళవారం ఉదయం 10.00 నుండి 11.30 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ రైతువేదికలలో నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ రైతు



వేదికల లో డిజిటల్ సాంకేతికతతో ప్రత్యక్ష ప్రసారాలు అందిస్తున్నారు. నిర్వాహకులు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్ వింగ్ ఆతిథ్యంలో ఇది కొనసాగుతోంది.

లక్ష్యాల సేవలుశాస్త్రీయ సాగు తక్కువ నీటితో ఆరుతడి పంటలు, లాభసాటి ఆదాయం వచ్చే పంటల సాగుపై అవగాహన.నిపుణుల మార్గదర్శకత్వం: శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారుల ద్వారా నేరుగా రైతులకు సలహా

సూచనలు ఇస్తారు.సలహాలు సూచనలు అడగడానికి వినడానికి రైతులే లేనప్పుడు ఈసమవేశాలు దండగా మంగళవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు లేక వేలవేల పోయింది. రైతు నేస్తం కార్యక్రమంలో కేవలం ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగం, మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ సర్పంచ్ ల ఫోరం మండల అద్యక్షులు దోమ్మాటి నర్సయ్య, ఎఎంసి వైస్ ప్రసిడెంట్ గుండాడి రాంరెడ్డి, ,డైరెక్టర్ మేండే శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ సద్ది లక్ష్మారెడ్డి ,చెన్ని బాబు , బండారి బాల్ రెడ్డి, కస్తూరి ప్రవీణ్ రెడ్డి లు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) జూలై 28 :** రామగుండం సి. పి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి షీ టీమ్ వారు, జడ్పీహెచ్ఎస్ హై స్కూల్, పెద్దపెల్లి లొ విద్యార్థులకు షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ విద్యార్థుల ఎలా ఉండాలి,పోస్కో యాక్ట్ గురించి,సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై ఎలా ఉంది,విద్యార్థుల ప్రవర్తన నియామవాలి గురించి తెలిపారు మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు



యాంటీ డ్రగ్స్ గురించి తెలిపారు ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన

చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిఘా ఉంటుందని , ఎవరైనా వేధింపులకు

గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు , అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని, అలాగే అన్లైన్ మోసాలకు గురైతే 1930 కి ఫోన్ చేయాలనీ, మహిళలకు ప్రయాణ సమయం లొ ట్రావెలింగ్ సేఫ్టీ అప్ టి - సేఫ్ ఆప్ వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లొ హెడ్ మస్టర్ వెంకటనర్సయ్య గారు, మరియు ఉపాధ్యాయులు మరియు షీ టీమ్ సభ్యులు, సురేష్, మౌనిక, స్నేహలత పాల్గొన్నారు.

# విషాదంలోనూ మహాదానం

## - నేత్రదానంతో ఇద్దరికి వెలుగులు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 28 :** పాలకుర్తి మండలం కన్నాల శాలపల్లి కు చెందిన చింతకింది లక్ష్మణ్ గుండెపోటుతో మృతి చెందగా కుటుంబం తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ అతని నేత్రాలను దానం చేసి మానవతా దృక్పథాన్ని చాటారు.సదాశయ ఫౌండేషన్ పాలకుర్తి మండల అధ్యక్షులు భీమనపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో కుటుంబసభ్యులకు అవగాహన



కల్పించి,ఎల్.వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతుడి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు.



అనంతరం నేత్రదాత చింతకింది లక్ష్మణ్‌కు ఘనంగా నివాళులర్పించారు. విషాద సమయంలోనూ నేత్రదానానికి అంగీకరించి సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన భార్య కవిత, కుమార్తెలు శివాని - రాకేశ్, వైష్ణవి- ఆదిత్య కుటుంబ సభ్యులు చింతకింది భాస్కర్, వెంకటేష్,

ప్రసాద్, సంతోష్, అంజయ్య,గుండెటి రమేష్‌లను సదాశయ ఫౌండేషన్ నిర్వాహకులు చింతకింది కనకయ్య, కుందారపు సతీష్, బొడ్డుపెల్లి లక్ష్మన్, మేన మహేందర్ తెలిపారు అభినందనలు ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# యువత క్రీడల్లో రాణించడం అభినందనీయం

## -వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 28 :** యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలని వెల్గటూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి, ఉదయ్ కుమార్ సూచించారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన వాలిబాల్ క్రీడా కారులు జిల్లా స్థాయి ఇషా పౌండే షన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో చాంపియన్స్ గా నిలిచిన సందర్భం గా మంగళవారం పోలీస్ స్టేషన్ వద్ద విజేత క్రీడాకారులను ఆయన శాలు వాతో సన్మానించి అభినందించారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకో వాలని క్రీడాకారులకు తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని, త్వరలోనే క్రీడాకారులకు జెర్సీ దుస్తు లను అందజేస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో వెల్గటూర్ వాలీబాల్ జట్టు ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో రాణించాలని ఎస్ఐ ఉదయ్‌కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోమండల ఉపసర్పంచు ల ఫోరం అధ్యక్షులు గంధ్ర ప్రతాప్ రావు, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ శ్రీకాంత్



రావు, వాలీ బాల్ యూత్ క్లబ్ అధ్యక్షుడు నక్కసురేష్,క్రీడాకారులు సంతోష్, వికాస్, రాహుల్, సాయి, ప్రేమసాగర్ లు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో కురిసిన మొట్టమొదటి వర్షం రైతుల హర్షం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జులై 28 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం కురిసింది వర్షాకాలంలో మొట్టమొదటిసారి కురిసిన భారీ వర్షం అని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలం ప్రారంభమై రెండు మాసాలు పూర్తి కావస్తున్న మంగళవారం కురిసింది.ఈ వర్షాకాలంలోనే భారీ వర్షమేనని వర్షాకాలంలో ఎప్పుడు ఇంత భారీ వర్షం కురవలేదని రైతులు అంటున్నారు.దుక్కులు దున్ని పెట్టుబడులు పెట్టి పత్తి విత్తనాలు నాటారు.కానీ వర్షాలు కురవకపోవడంతో విత్తనాలు మొలకెత్తలేదు దీంతో రైతులు లబోదిబోమంటూ మొలకెత్తిని చోట మళ్లీమళ్లీ విత్తనాలు నాటారు దీంతో తమకు డబల్ పెట్టుబడులు మీదపడినట్లు వాపోయారు.ఎల్నోవా ప్రభావంతో ఈసారి వర్షాలు కురువకపోతే పంటలు పండక పెట్టుబడులు మీద బడి భారీగా నష్టపోయే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఒక్క సీసీ కెమెరా వందమందితో సమానం

## -ఏసిపి మాధవి



**చురకలు విలేఖరి వీణవంక జూలై 28 :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో తోడ్పడతాయినీ హుజురాబాద్ ఏసిపి మాధవి అన్నారు. మంగళవారం వీణవంక మండల పరిధిలోని మల్లారెడ్డి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన 8 సీసీ కెమెరాలను గ్రామస్తులు కలిసి, హుజురాబాద్ ఏసిపి మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసిపి మాధవి మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాల నియంత్రణ ఎంతో ఉపయోగపడతాయి. ఒక్క సీసీ కెమెరా వందమందితో సమానమని తెలియజేశారు.గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేయడంఎంతో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. సహకరించిన సర్పంచికి, పాలకవర్గానికి,గ్రామస్తులకు కృతజ్ఞత తెలిపారు.అంతకు ముందు పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులు పరిశీలించి కేసుల పురోగతి చేయాలని సూచించారు. మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కొలిపాక రజిత,రూరల్ సీఐ పులి వెంకట్,ఎస్సై ఆవుల తిరుపతి, ఏఎస్ఐ వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ శ్రీనివాస్,కర్రె నాని, సుజాత బండారి సందీప్,రవి, శంకర్ రెడ్డి,రమేష్,నరేష్, పాల్గొన్నారు.

## సర్ పై ప్రణవ్ సమీక్ష



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 28 :** హుజురాబాద్ నియోజకవర్గంలో ఓటర్ లిస్టుల సవరణ "సర్" పై కో ఆర్డినేటర్ మెలుగురి సదయ్య నియోజకవర్గ కో ఆర్డినేటర్లతో సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.. ఇప్పటివరకు ఎంతవరకు మ్యాపింగ్ అయ్యాయి?ఇంకా కావలసిన వాటి గురించి ఆరా తీశారు.వీలైనంత త్వరగా నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో ఓట్ల మ్యాపింగ్ చేయాలని కో ఆర్డినేటర్లను కోరారు. అర్హులైన ఓటర్ల పేర్లు నమోదు చేసేలా చూడాలని కోరారు.కొంతమంది నిరక్షరాస్యులకు ఈ కార్యక్రమం పై అవగాహన లేదని,అలాగే వలస వచ్చిన వారు చాలామంది ఉన్నారని వారికి క్షేత్రస్థాయిలో సహకరించాలని,గతంలో వారి పేర్లు ఎక్కడ ఉన్నాయో తెలుసుకొని అక్కడి లిస్టు లో వెతకాలని కోరారు.క్షేత్రస్థాయిలో కార్యకర్తలు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి

**-టియుఎఫ్ డిమాండ్**

**-ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, జూలై 28 :** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను ఇకపై కాలయాపన చేయకుండా వెంటనే ప్రారంభించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళా కారుల విభాగం డిమాండ్ చేసింది.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడు పొందుర్తి ఉమేశ్ మాట్లాడుతూ, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు, రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి ఆదేశాల మేరకు ఈ విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి చేస్తూ, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని కోరారు.

**ప్రధాన డిమాండ్లు**

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి. ఉద్యమకారుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. సంక్షేమ పథకాలలో 10 శాతం కోటా కల్పించాలి.లి ఉద్యమకారులకు ఇంటి స్థలాలు, పెన్షన్, ఉచిత బస్సు పాస్‌లు,హెల్త్ కార్డులు అందించాలి.ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఉద్యోగావకాశాలు కల్పించాలి.ఉద్యమకారుల ఆత్మగౌరవ పరిరక్షణ కోసం తమ ఉద్యమం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామిండ్ల దేవదానం,ఉపాధ్యక్షుడు మాట్లా అశోక్,కార్యవర్గ సభ్యులు తాటిపెల్లి నరసయ్య, మహేష్, స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే మండల అభివృద్ధిపై సమీక్ష సమావేశం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 28 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల అభివృద్ధి పనులపై బుధవారం మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకట ప్రసాద్ ప్రకటించారు. ఈసమావేశంలో గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయం, మంచినీటి, వైద్య, విద్య, విద్యుత్తు, ఇంజనీరింగ్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించ నున్నట్లు తెలిపారు. సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు సకాలంలో సమావేశా నికి హాజరుకావాలని ఎంపీడీఓ కోరారు.

### దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా

# సాకారమయ్యే వరకు పోరాటం ఆగదు

**-ఆగస్టు 3 నుండి 7 వరకు అన్ని జిల్లాల్లో శాంతియుత మహాదీక్షలు**

**-ఆగస్టు 10న హన్మకొండ నుండి వరంగల్ కలెక్టరేట్ వరకు భారీ నిరసన ర్యాలీ**

**- 'దళిత క్రైస్తవ ఐక్యవేదిక' వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ మాదిగ పిలుపు**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ జూలై 28 :** మతం వ్యక్తిగతం, కులం సామాజికం అని... సామాజిక వివక్ష కొనసాగుతున్నంత కాలం దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాల్సిందే నని దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. హన్మకొండ లోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధం గా దళిత క్రైస్తవుల హక్కుల సాధన కోసం చేపట్టబోయే వరుస ఆందోళన కార్యక్రమాల వివరాలను ఈ సందర్భం గా ఆయన వెల్లడించారు.ఆగస్టు 3 నుండి 7 వరకు (5 రోజులు) రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లా కేంద్రాల్లో దళిత క్రైస్తవ శాంతియుత మహాదీక్షలు.ఆగస్టు 10న (బ్లాక్ డే) 1950 ఆగస్టు 10న రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా దళితుల మత స్వేచ్ఛను కాలరాసిన రోజైన 'బ్లాక్ డే' సందర్భంగా.. హన్మకొండ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నుండి వరంగల్ జిల్లా కలెక్టరేట్ వరకు భారీ శాంతియుత నిరసన ర్యాలీ.రాజ్యాంగ హక్కుల పరిరక్షణ,భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు), 15 (మత వివక్ష నిరసన), 25 (మత స్వేచ్ఛ) ప్రకారం మతం ప్రాతిపదికన ఎస్సీ హోదాను నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధం.ఇతర ఆధిపత్య, బీసీ, ఎస్టీ వర్గాల ప్రజలు చర్చిలకు వెళ్లినా వారి కులం, కేటగిరీ మారవు. కానీ దళితులు క్రైస్తవాన్ని స్వీకరిస్తే ఎస్సీ హోదా పోవడం తీవ్రమైన అన్యాయం. కమిషన్ల సిఫార్సుల అమలు: 1955 కాకా కలేకర్ కమిషన్ ద్వారా దళిత సిక్కులకు, 1990లో దళిత బౌద్ధులకు ఎస్సీ హోదా కల్పించారు. అలాగే దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా ఇవ్వాలని జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ చేసిన సిఫార్సులను వెంటనే అమలు చేయాలి.ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో దేశ వ్యాప్తంగా ఉన్న ఎంపీలందరూ దళిత క్రైస్తవుల ఎస్సీ హోదాపై గళమెత్తి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి.ఈ మహాదీక్షలు మరియు నిరసన ర్యాలీలో తెలుగు రాష్ట్రాలలోని బిషప్‌లు, పాస్టర్లు, చర్చి లీడర్లు, దళిత సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, మహిళలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో ఐక్యవేదిక రాష్ట్ర నేతలు మాదాసి బిక్షపతి మాదిగ, సందేలా లాజర్, ఎర్రోళ్ల బాబు, నాగారపు స్వామి, మేకల బాబు, సిలువేరు నగేష్, జన్ను శ్యామ్, పాస్టర్లు దైవసేవకులు బరిగల జనార్దన్, నలగంటి విల్సన్, పాస్టర్ చిదిరల ముకేష్, డాక్టర్ గణిపాక క్రాంతి,ఆరిశం శంకర్,ఈర్ల హరినాథ్, వెండి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గంగాపురి గ్రామానికి గర్వకారణం...

**-బి.ఏలో క్లాస్ ప్రథమ స్థానం సాధించిన అక్షయకు, ఘన సన్మానం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 28 :** పెద్దపల్లి జిల్లా గంగాపురి గ్రామానికి చెందిన ఏగోలపు అక్షయ గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఏ. చదువుతూ తన తరగతిలో ప్రథమ స్థానం సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచింది. అదే కళాశాలలో బి.ఏ. చదువుతున్న ఆమె చెల్లెలు ఏగోలపు స్ఫూర్తి కూడా విద్యలో ప్రతిభ కనబరుస్తుండటంతో ఇద్దరు సోదరీమణులను మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అక్షయ మాట్లాడుతూ, "మా తల్లిదండ్రులు మాపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా మరింత కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుంటాం. మా గ్రామానికి మంచి పేరు తీసుకురావడానికి నిరంతరం శ్రమిస్తాం" అని తెలిపింది.మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొడారి మల్లేష్ యాదవ్, మాట్లాడుతూ, "గంగాపురి గ్రామానికి చెందిన ఇద్దరు సోదరీమణులు విద్యలో రాణించడం ఎంతో ఆనందంగా ఉంది. అక్షయ ప్రథమ స్థానం సాధించడం, స్ఫూర్తి కూడా ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగడం ప్రతి విద్యార్థికి ఆదర్శం. ఇలాంటి విద్యార్థులను ప్రోత్సహించడం సమాజం బాధ్యత. ఈ ఇద్దరూ ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని అన్నారు. మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మహావాది సతీష్ కుమార్ మాట్లాడుతూ,"అక్షయ, స్ఫూర్తి ఇద్దరూ క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావంతో చదువుతూ ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. వారి విజయాల్లో తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత్వం కూడా ఎంతో ఉంది. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నాం" అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు రామడుగు శ్రీనివాస్, సంతోష్ గౌడ్, సుభాన్, లక్ష్మణ్, శ్రావణ్, శ్రీకాంత్, కాసర్ల శంకర్ నాంపల్లి శ్రీనివాస్, రావుల రాజ్ కుమార్, తదితరులు పాల్గొని అక్షయ, స్ఫూర్తిలను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**-ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలి**

**-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు విలేఖరి వీణవంక జూలై 28 :** వీణవంక మండల కేంద్రంలో నీ ఎంపిడిఓ కార్యాలయంలో మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 55 కళ్యాణ లక్ష్మి చెక్కులకు గాను 55 లక్షల 6300 రూ.. విలువ గల చెక్కులను లబ్ధిదారులకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. దూర దృష్టితో కేసీఆర్ పేద ఆడబిడ్డలకోసం ఈ పథకం పెట్టడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తులం బంగారం ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు దాటిన ఆడబిడ్డలకు ఇవ్వడం లేదని అన్నారు. తులం బంగారం కూడా ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసానిరమేష్,ఎంపీడీవో రవి సుధాకర్,వివిధ గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న కలెక్టర్

**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 28 :** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, నిర్మల్ గ్రామీణ మండలం కౌట్ల (కె) గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన లబ్ధిదారు మూడ నాగవ్వ కు చెందిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. లబ్ధిదారురాలు, అధికారులతో కలిసి రిబ్బను కత్తిరించి గృహ ప్రవేశం చేశారు. అనంతరం ఇంటిని మొత్తాన్ని పరిశీలించారు. ఇప్పటివరకు అందిన డబ్బుల వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే



ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇంటిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. హట్ సర్వేను పరిశీలించారు. గ్రామ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించారు. ఇండ్లకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కల్పించిన వసతులను వాకబు చేశారు. విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజీ వంటి మౌళిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ, గ్రామస్తుల వినతి మేరకు కేటాయింపు పూర్తి అవగా మిగిలిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అర్హులకు అందిస్తామన్నారు. ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. సొంత స్థలాలు ఉన్న ఇళు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని తెలిపారు. గ్రామంలో నిర్మిస్తున్న ఫామ్ పాండ్ ను పరిశీలించారు. రైతులంతా ఫామ్ పాండ్ ల నిర్మాణాలకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఎంపీడీఓ సుధాకర్, సర్పంచ్ దుమాల రాజు, ఉప సర్పంచ్ రఘు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు కార్యశాల

**చురకలు ప్రతినిధి హుజూరాబాద్, జూలై 28 :** శాతవాహన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అకాడమిక్ ఎంపవర్ మెంట్ 100 రోజుల కార్యాచరణలో భాగంగా హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల శాతవాహన విశ్వవిద్యాలయం తెలుగు విభాగం సంయుక్తంగా “సృజనాత్మక రచన-రచనా నైపుణ్యాలు” అంశంపై రెండు రోజుల కార్యశాల మంగళవారం ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.ఇందిరా దేవి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి,ఉపాధి దిశగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యశాల దోహదపడుతుందని తెలిపారు. విశ్వవిద్యాలయం చేపట్టిన అకాడమిక్ ఎంపవర్‌మెంట్ కార్యక్రమాలు విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేస్తున్నాయని అన్నారు.కార్యక్రమ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డి కార్యశాల లక్ష్యాలు, రెండు రోజుల కార్యక్రమాల వివరాలను వివరించారు.ఈ కార్యశాలలో పద్యం, కవిత,కథ,నవల,నాటకం,సినీ గేయం, షార్ట్ ఫిల్మ్ స్క్రిప్ట్ రచన,వికీపీడియా




రచన,జానపద గేయాల డాక్యుమెంటేషన్,పరిశోధన పద్ధతులు తదితర అంశాలపై ప్రముఖ ఆచార్యులు, రచయితలు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ అంశాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం, భాషా సామర్థ్యాల పెంచేందుకు దోహదం చేస్తాయని అన్నారు. రచనా నైపుణ్యాలు ప్రతి విద్యార్థికి ఉద్యోగ జీవితంలోనూ ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యశాలలో మొదటిట రోజు జరిగిన కార్యక్రమంలో...శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల తెలుగు సహాయ ఆచార్యులు బూర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పద్యం,కవిత రచనా నిర్మాణం – సృజనాత్మకత,భావవ్యక్తీకరణ, భావోద్వేగాల సమన్వయం” అనే అంశంపై పద్య, కవితా రచనలో భావసౌందర్యం,శిల్పం,భాషా వైవిధ్యం, ఊహాశక్తి, భావోద్వేగాల సమన్వయం వంటి అంశాలు రచనకు ప్రాణం పోస్తాయని వివరించారు.రచయితలో పరిశీలనా దృష్టి, భాషపై పట్టు, సృజనాత్మక ఆలోచన ఉంటేనే ఉత్తమ కవిత్వం ఆవిష్కృతమవు తుందన్నారు. కార్యాశాలకు హాజరైన విద్యార్థులు పరిశోధకులతో కవితలు గేయాలను స్వయంగా రచింప చేశారు.గేయ రచయిత,గాయకుడు పెందోట జయసూర్య,“సినీ,జానపద, ప్రేరణాత్మక గేయాలు-రచనా నైపుణ్యాలు” అనే అంశంపై ప్రసంగించారు. గేయ రచనలో సందర్భానుసారమైన పదాల ఎంపిక,లయ,ఛందస్సు, భావవ్యక్తీకరణ, సంగీతానుకూలత,శ్రోతలను ఆకట్టుకునే పదబంధాల ప్రాముఖ్యతను వివరించారు. సినీ గేయాలు, జానపద గేయాలు, ప్రేరణాత్మక గేయాల మధ్య ఉన్న ప్రత్యేకతలను ఉదాహరణలతో వివరిస్తూ విద్యార్థులను రచన వైపు ప్రోత్సహించారు.శాతవాహన విశ్వవిద్యాలయం, తెలుగు విభాగం అధ్యాపకులు డా. కె. లక్ష్మినారాయణ “కథ -- నవల శిల్పం మరియు ప్రాయోగిక రచనా నైపుణ్యాలు” అనే అంశంపై ప్రసంగించారు. కథ, నవలల నిర్మాణం, పాత్ర చిత్రణ, సంఘర్షణ, కథన శైలి, సంభాషణలు, ఇతివృత్త ఎంపిక, కథా వికాసం వంటి అంశాలను విశ్లేషించారు. రచయిత సమాజాన్ని లోతుగా పరిశీలించి జీవనానుభవాలను సాహిత్య రూపంలో ఆవిష్కరించినప్పుడే రచనకు శాశ్వత విలువ లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డా కె లింగారెడ్డి, ఐ.క్యు.ఎ.సి. కోఆర్డినేటర్ డా బి. రేణుక, అధ్యాపకులు,పరిశోధకులు, విద్యార్థులు ,రచయితలు, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్లపై వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు

## -మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 28 :** మెట్ పల్లి పట్టణంలోని కూరగాయల మార్కెట్ పరిధిలో రోడ్లపై వ్యాపారాలు చేస్తూ ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తే మున్సిపల్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తప్పవని మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ హెచ్చరించారు. కూరగాయల మార్కెట్ ప్రాంతంలో వీధి వ్యాపారులు



రోడ్లపై కూర్చోవడం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం × కలుగుతోందన్న ఫిర్యాదులతో కమిషనర్ స్వయంగా రంగంలోకి దిగారు. మార్కెట్ ప్రాంతాన్ని తనిఖీ చేసిన ఆయన, రోడ్డుపై ఉన్న వ్యాపారులను వెనకకు జరిపించి, బాటసారులకు ఇబ్బంది కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దుకాణ యజమానులు తమ షాపుల ముందు రోడ్లపై అడ్వర్టైజ్మెంట్ బోర్డులు పెట్టి వీధి వ్యాపారులకు, ట్రాఫిక్కు ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే తోపుడు బండ్ల ద్వారా రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తే సహించేది లేదని తెలిపారు. వర్తకులు, వీధి వ్యాపారులు మున్సిపాలిటీకి సహకరించి పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్కుమార్, ఇతర మున్సిపల్ సిబ్బంది ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 28 :** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు,వంటశాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, పరిశుభ్రత,వంటశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యా బోధన, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలు, పాఠశాల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలకు సంబంధించిన వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎస్. వెంకటేశం, మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన




**చురకలు విలేకరి, కొడిమ్యాల, జూలై 28 :** రైతు నేస్తం కార్యక్రమం 100వ ఎపిసోడ్ పూడూరు రైతు వేదికలో నిర్వహించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరై, రైతులకు శాస్త్రీయ వ్యవసాయ విజ్ఞానాన్ని చేరవేయడంలో రైతు నేస్తం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఎల్నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలు వేయాలని సూచించారు. ఆయిల్ పామ్, ఉద్యాన పంటల సాగును మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. 100వ ఎపిసోడ్ సందర్భంగా నిరంతరం హాజరైన రైతు వెలుముల రామిరెడ్డిని మంత్రి సన్మానించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి ఎల్నినో, ఆరుతడి పంటల సాగు గురించి వివరించారు. ఉద్యాన అధికారి మంజువని ఆయిల్ పామ్, కూరగాయల సాగు గురించి తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసిన గుమ్మడిదరి వెంకట్, పడాల దేవేందర్ ను సన్మానించారు. కార్యక్రమంలో ఏఈవోలు శ్రీలత, గ్రీష్మ, హెచ్ఐవో అనిల్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# మెట్లచిట్టాపూర్ ప్రభుత్వ భూముల పరిశీలన



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జులై 28 :** ప్రభుత్వ భూముల అక్రమణాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ నీత హెచ్చరించారు.మండలంలోని మెట్లచిట్టాపూర్ శివారులో గల ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తున్నారని పిర్యాదు మేరకు మంగళవారం అధికార్లతో కలిసి భూమాలను పరిశీలించారు. అక్రమానికి గురైన భూములపై అరా తీసి ప్రభుత్వ భూములపై గ్రామ రైతులతో మాట్లాడి భూములకు సంబదించిన వివరాలను తెలుసుకొని సర్వేయర్ తో భూమిని సర్వే జరిపించి హదులు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఆర్ఐ సంధ్యారాణి, జీపీఓ నాగమల్లేష్, సర్వేయర్లు, గ్రామస్తులు, రైతులు తదితరులున్నారు.

# సర్ పై ప్రత్యేక దృష్టి సారించిన కవ్వంపల్లి

## -ఇంచార్జీతో కలిసి గ్రామాల్లో సమీక్షలు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జులై 28 :** మానకొండూర్ నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (సర్)పై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ గ్రామాల్లో పర్యటిస్తూ వాటి అమలు తీరుపై సమీక్షలు జరుపుతు న్నారు.అందులో భాగంగానే మానకొండూర్ మండలంలోని అన్నారం,దేవంపల్లి, మానకొండూరు గ్రామాల్లో పార్టీ నియోజకవర్గ సర్ ఇంచార్జీ కొండల్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఆయా గ్రామాల్లో బూత్ లెవల్ ఏజెంట్లు, బీఎల్వోలతో సమీక్షలు జరిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) అత్యంత పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేలా పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహ రించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా కృషి చేయడంతో పాటు, అనర్హులు లేదా ద్వంద్వ నమోదులను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకె ళ్లాలని అన్నారు.ప్రతి బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. బీఎల్వోలు ఎన్నికల సంఘం మార్గదర్శ కాల మేరకు తమ విధులను నిష్పక్ష పాతంగా నిర్వహించాలని కోరారు. సవరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా పార్టీ శ్రేణులు సమన్వయం తో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ, పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, మర్రి ఓదెలు యాదవ్,రామిడి తిరుమల్ రెడ్డి, పెంచాల కిషన్ రావు,నాగిశెట్టి రాజయ్య,రొంటాల లక్ష్మారెడ్డి, అంజిరెడ్డి ,బుర్ర శ్రీధర్, బొట్ల కిషన్, ఇర్ఫాన్, తాళ్లపల్లి నరేష్, కోంద్ర సురేష్, శంకర్, కనకం అశోక్, మహేందర్, వేగోళం శ్రీనివాస్ గౌడ్ తోపాటు బీఎల్ఏలు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# గురు పరంపరా వైభవానికి సజీవ సాక్ష్యం మధు శంకర శర్మ

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**



భారతీయ జ్ఞాన పరంపరకు, అనంతమైన వైదిక సంస్కృతికి జీవనాడి వేదం. సనాతన ధర్మ మూలాలను యుగయుగాలుగా పదిలంగా కాపాడు కుంటూ వస్తున్న పవిత్ర భూమి తెలంగాణలోని కరీంనగర్/జగిత్యాల ప్రాంతంలోని ధర్మపురి క్షేత్రం. దక్షిణ వాహినిగా సాగిపోయే పుణ్య గోదావరి నదీ తీరాన వెలసిన ఈ ప్రాచీన దివ్యక్షేత్రం అనాదిగా వేద విద్యకు, వైదిక సంప్రదాయాలకు, అపార శ్రౌత-స్మార్త పాండిత్యానికి ప్రసిద్ధి గాంచింది. ఒకనాడు ధర్మపురి గడప గడపనా వేదమంత్రాల ధ్వనులు ప్రతిధ్వనించేవి. క్రమపాఠీలు, జటాపాఠీలు, అంతే కాకుండా...వేదాలను అక్షరపొల్లు కూడా మారకుండా తరతరాలుగా మౌఖికంగా (నోటి ద్వారా)కాపాడుకుంటూ రావడా నికి మన పూర్వీకులు,ఋషులు రూపొందించిన అత్యంత శాస్త్రీయమైన పఠన పద్ధతులైన ప్రకృతి,వికృతి పాఠాలు...అంటే

**ప్రకృతి పాఠాలైన సంహితా పాఠం, పద పాఠం, క్రమ పాఠం;**

వికృతి పాఠాలైన (అష్ట వికృతులు): జట, మాల, శిఖ, రేఖ, ధ్వజ, దండ, రథ,ఘనలో... ఆరితేరిన ఘనాపాఠీలు ఈ పుణ్యభూమిపై సంచరిస్తూ, దేశ స్వభావానికి వైదిక సౌరభాలను అద్దేవారు. అటువంటి మహోన్నత గురుపరంపరకు నేటి ఆధునిక కాలంలోనూ సజీవ ప్రతినిధిగా నిలిచి, గత కొన్ని దశాబ్దాలుగా వేదజ్యోతి ఆరిపోకుండా నిరంతరం వెలిగిస్తున్న అసమాన వేదపండితులు, విద్యాదాత మధు శంకర శర్మ. గురు పూర్ణిమ పవిత్ర పర్వ దినాన్ని పురస్కరించుకుని ధర్మపురి బ్రాహ్మణ సంఘ భవనంలో ఆయన శిష్యబృందం అత్యంత భక్తి ప్రపత్తులతో నిర్వహించ తలపెట్టిన ఘన సత్కార కార్యక్రమం భారతీయ గురు-శిష్య సంప్రదాయ మహోన్నత వైభవా నికి నిలువెత్తు నిదర్శనంగా నిలవ బోతోంది.మధు శంకర శర్మ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కారు; ఆయన ఒక నిశ్శబ్ద వేద ఉద్యమం. సంస్కృత భాషలో విశేష పాండిత్యాన్ని, వ్యాకరణ పటిమను సంతోషంగా స్వాగతించిన ఆయన, కృష్ణ యజుర్వేదంలో నిష్ణాతులై సమాజా నికి దిశానిర్దేశం చేశారు. వృత్తిరీత్యా ప్రభుత్వ విద్యాశాఖలో సుదీర్ఘకాలం పాటు తెలుగుపండితునిగా సేవలం దించి పదవీ విరమణ పొందినప్పటికీ, ఆయన అంతరాత్మ ఎల్లప్పుడూ వేద రక్షణ వైపే పరిగెత్తింది. బోధనను ఒక కేవల జీవనోపాధిగా కాకుండా పరమ పావనమైన ధర్మకార్యంగా భావించిన మహనీయుడు ఆయన. పగలు బడిలో విద్యార్థులకు భాషా సౌందర్యాన్ని నేర్పు తూనే, ఉదయ సాయంత్రాల వేళల్లో అమూల్యమైన సమయాన్ని వేదాధ్యయ నానికి కేటాయించారు. పదవీ విరమణ అనంతరం కూడా విశ్రాంతికి దూరంగా ఉంటూ, వేదాలు, వైదిక కర్మకాండలు, శ్రౌత,స్మార్త సంప్రదాయాలలో వంద లాది మంది విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దారు. గురువు అంటే కేవలం గ్రంథాలలోని అక్షరాలను వల్లె వేయించే ఉపాధ్యాయుడు కాదు,శిష్యుని జీవితానికి స్పష్టమైన దిశను,సంస్కారాన్ని నూరి పోసే దివ్య మార్గదర్శి అని ఆయన తన ప్రతి చర్య ద్వారా నిరూపించారు. పూర్వం ధర్మపురి క్షేత్రంలో వేదాధ్య యనం కోసం నలుమూలల నుంచి వందలాది మంది వటువులు వచ్చేవారు. దేవాలయాల విగ్రహ ప్రతిష్ఠాపనలు, మహాయాగాలు, శతచండీయాగాలు, అతిరుద్ర మహాయాగాలు, సంప్రదాయ వైదిక సభలలో ధర్మపురి పండితుల మంత్రోచ్చారణ ముద్ర స్పష్టంగా కనిపించేది. అటువంటి ప్రాచీన పండితుల సాన్నిధ్యంలో, బాల్యం నుంచే క్రమశిక్షణతో పెరిగిన శర్మ, నాటి దిగ్గజ పండితుల వద్ద విద్యను అభ్యసించారు. శ్రౌత మార్గంలోని మర్మాలను, స్మార్త కర్మకాండలోని సూక్ష్మాలను సంపూర్ణంగా ఆకళింపు చేసుకున్నారు.ఆ మహనీ యుల ఆశీస్సులు, సాన్నిధ్యం ఆయన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడమే కాక, ప్రాచీన గురుపరంపర పట్ల ఆయనలో చెరగని భక్తిశ్రద్ధలను, బాధ్యతాయుతమైన నిబద్ధతను నూరి పోశాయి.కాలక్రమేణా ఆధునిక పోకడలు,సాంకేతిక విప్లవం, ఐటీ రంగాల ప్రభావం,ఆనాటి దిగ్గజ వేదపండితులు ఒక్కరొక్కరుగా కాలగర్భంలో కలిసి పోవడంతో ధర్మపురిలో వేద విద్యను బోధించే నాథుడే కరువయ్యే పరిస్థితి దాపురించింది.ప్రాచీన విద్యను రక్షించే పవిత్ర బాధ్యత కొద్దిమంది పండితుల భుజస్కంధాలపై పడింది. అటువంటి క్లిష్ట సమయంలో సడలని సంకల్పంతో వేద రక్షణ రథాన్ని ముందుండి నడిపించిన మహోన్నత వ్యక్తి మధు శంకర శర్మ. ఆయన కేవలం తాను వేద పండితుడిగా మిగిలి పోకుండా, తన వద్దకు వచ్చిన ప్రతి విద్యార్థికి విద్యతో పాటు సంస్కారాన్ని నూరి పోశారు, నూరి పోస్తూనే ఉన్నారు.ఈ రోజు మధు శంకర శర్మ జ్ఞానదీపం నుంచి వెలిగిన దివ్య ప్రమిదలు దేశ విదేశాలలో భాసిల్లు తున్నాయి. ఆయన తీర్చిదిద్దిన వందలాది మంది శిష్యులు నేడు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల లోని ప్రముఖ పుణ్యక్షేత్రాలతో పాటు, భారతదేశం లోని ఎన్నో ప్రసిద్ధ దేవాలయాలలో ప్రధాన అర్చకులుగా, వేదపండితులుగా,ఆగమశాస్త్ర నిపుణులుగా,శ్రౌత మార్గదర్శకులుగా సేవలందిస్తున్నారు. కొందరు శిష్యులు ఒకడుగు ముందుకు వేసి స్వతంత్రంగా వేద పాఠశాలలను స్థాపించి, ఉచితంగా వేద విద్యను తర్వాతి తరాలకు అందిస్తూ గురు ఋణాన్ని తీర్చు కుంటున్నారు. మరికొందరు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా వంటి విదేశాలలోని హిందూ దేవాలయాలలో వేదమంత్రా లను పఠిస్తూ భారతీయ సనాతన ధర్మ పతాకాన్ని విశ్వవ్యాప్తంగా ఎగురవేస్తు న్నారు. ఒక గురువు యొక్క అసలైన విజయం ఆయన కూడబెట్టిన భౌతిక సంపదలో లేదని, ఆయన సమాజానికి అందించిన ఉత్తమమైన శిష్యులలోనే ఉందనే జగత్సత్యానికి మధు శంకర శర్మ జీవితమే ఒక ప్రత్యక్ష ఉదాహరణ. భారతీయ వైదిక సంస్కృతికి అత్యంత కీలకమైన పునాది గురు-శిష్య సంప్రదాయం. "గురుర్ బ్రహ్మ గురుర్ విష్ణుః గురుర్దేవో మహేశ్వరః" అంటూ గురువును సాక్షాత్ త్రిమూర్తుల స్వరూపంగా ఉపాసించే అద్భుత సంస్కృతి మనది. ఆషాఢ పౌర్ణమి నాటి గురుపూర్ణిమ పర్వదినాన వ్యాస భగవానుని స్మరించుకుంటూ, తమకు జ్ఞానాన్ని ప్రసాదించిన ప్రత్యక్ష గురువుల ను ఆరాధించడం యుగయుగాలుగా వస్తున్న పవిత్ర ఆచారం. మధు శంకర శర్మ శిష్యబృందం నిర్వహిస్తున్న ఈ మహా సత్కార కార్యక్రమం కేవలం ఒక వ్యక్తికి ఇచ్చే గౌరవం మాత్రమే కాదు; తరతరాలుగా వస్తున్న వేద విద్యకు, సనాతన సంస్కృతికి ప్రకటిస్తున్న మహోన్నత గౌరవ ప్రపత్తి.తమకు సన్మార్గం చూపించి, సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని, జీవనోపాధిని ప్రసాదించిన గురువుకు కృతజ్ఞతలు తెలుపుకోవడం శిష్యుల కనీస ధర్మంగా భావించి ఈ వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నారు.

# వాహన దారులకు బిగ్ అలెర్ట్...





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 28 :** ఈ రోడ్డు గుండా వెళ్లాలంటే భయంగా వెళ్లాల్సిందే. పైన సమానంగా కనిపించిన అక్కడ మాత్రం రోడ్డు పైపు పూర్తిగా కుంగిపోయి ఉంది.పేరపల్లి నుండి రొంపికుంట వెళ్లే ప్రధాన రహదారిలో పోచమ్మ మూల మలుపు వద్ద గల కల్వర్టు ప్రమాద కారంగా మారింది. కల్వర్టు మీద తారు రోడ్డు బాగానే కనిపిస్తున్న కింద పైపులు కుంగి తారు కింద గల మట్టి కిందకు జారి మధ్యలో ఖాళీ స్థలం ఏర్పడింది కావున ఆ దారిలో వెళ్ళే వాహన దారులు జాగ్రత్తగా వెళ్ళగలరు అలాగే రోడ్డు మరమ్మతులు చేయడానికి కమాన్ పూర్ మండల పంచాయతీ రాజ్ ఇంచార్జి ఏఈ వరలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా ఏఈ వరలక్ష్మి మంగళవారం వచ్చి డొల్లగా మారిన కల్వర్టు ను పరిశీలించారు. ఈ సందర్భంగా పేరపల్లి గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య, రొంపికుంట గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్ లు ప్రమాద తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చుట్టు పక్కన గ్రామాల ప్రజలకు, ఆ రహదారి వెంట వెళ్లే వాహన దారులకు పలు సూచనలు చేశారు. శాఖాపరంగా అనుమతులు వచ్చి మరమ్మతులు పూర్తి అయ్యేవరకు వాహన దారులు అప్రమత్తంగా ఉండాలి అలాగే భారీ వాహనాలను ఈ దారి గుండా వెళ్లకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని ఇరు గ్రామాల సర్పంచ్ లు కోరారు.

# అర్హుల ఓట్లు పోకుండా చూడాలి



## -బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 28 :** ఓటర్ లిస్టుల సవరణ కార్యక్రమం "సర్"ముఖ్యమైనదిగా భావించి అర్హులైన ఏ ఒక్క ఓటు కూడా పోకుండా చూడాలని ఇందుకు బిజెపి శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ మాజీ మేయర్ వై సునీల్ రావు కోరారు.మంగళవారం హుజురాబాద్‌లో సర్ ప్రవాస్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. దీనికి హాజరైన సునీల్ రావు మాట్లాడుతూ స్థానిక పట్టణంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో బూత్ లెవెల్ ఏజెంట్లుల,బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్ర ప్రతినిధులు ప్రతి బూత్‌స్థాయిలో సమీక్ష నిర్వహిస్తూ ప్రతి ఓటరును వ్యక్తిగతంగా సంప్రదించాలని సూచించారు.పిఓటరు జాబితా ప్రక్షాళనకు చాలా తక్కువ సమయం మాత్రమే ఉన్నందున ప్రతి కార్యకర్త ప్రతిష్టాత్మకంగా భావించి పని చేయాలని పిలుపునిచ్చారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత కూడా శ్రీపేరు లేని అర్హులైన ఓటర్ల వివరాలను ఫారం-6 ద్వారా నమోదు చేయాలని, అందుబాటులో లేని ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించాలని, ఎవరూ ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని,ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా,తప్పులు లేకుండా ఉండేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో స్వచ్ఛమైన ఓటరు జాబితా అత్యంత కీలకమని,పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.బిజెపి ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు తూర్పాటి రాజు, గంగిశెట్టి ప్రభాకర్,రావుల వేణు, గంగిశెట్టి రాజు,తూర్పాటి లక్ష్మీ దుర్గ, మంచికట్ల మురళి,యంసాని శశిధర్, కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.